


సాయంత్రం ఆరుగంటలు కావస్తోంది.

ఆఫీసునుంచి అలసటగా రూమ్‌కి వచ్చాడు రమేష్.

తలుపు తాళం తీసి లోపలికి అడుగు పెట్టబోయిన రమేష్ గడపలో పడిఉన్న ఉత్తరాన్ని ఆశ్చర్యంగా చేతిలోకి తీసుకున్నాడు.

'కొత్తగా ఆ రూమ్‌లోకి అద్దెకిదిగి నిండా పట్టుమని పదిరోజులు కూడా కాలేదు! ఆఫీసు పని ఒత్తిడిలో పడి ఎవ్వరికి కొత్త అడ్రస్ ఇవ్వలేదు! అప్పుడే ఈ ఉత్తరం ఎక్కడ్నుంచి?'' అనుకుంటూ కవరు పై పేరు చూశాడు.

"టు, మనోహర్...

ఫ్రమ్ రోజా, బి.ఎ.'' అనివుంది.

అందమైన దస్తూరి, మరెంతో అందమైన పేరుగల అమ్మాయి దగ్గర్నుంచి ఉత్తరం అనుకోగానే రమేష్ గుండె చిత్రంగా స్పందించింది. ఆ 'మనోహర్'పై కొద్దిగా ఈర్ష్య కూడా అనిపించింది.

'బహుశా అంతకు ముందు గదిలో వుండే వ్యక్తి కావచ్చు' అనుకున్నాడు!

"రోజా!''

ఎంత చక్కటిపేరు?

'లవ్‌లెటరేమో! ఏంరాసి వుంటుంది?'' రమేష్ గుండె రొద పెట్టింది.

రమేష్ బ్రహ్మచారి. చదువు, హోదా, మంచి అందం వున్న నవయువకుడు. కాని ఇంతవరకు అతనికి అటువంటి అనుభూతులు లేవు! పరాయివాళ్ళదే అయినా చేతిలో లవ్‌లెటర్ చూడగానే మబ్బునిచూసినమయూరిలా అయ్యింది అతని హృదయం.

ఇతరుల ఉత్తరం చదవటం సభ్యతకాదని తెల్సినా, కుతూహలం చంపుకోలేక చేతిలోని కవరు విప్పి ఉత్తరం బయటకి తీశాడు. అందమైన లెటర్ పాడ్ మీద పచ్చటి ఇంకుతో ముత్యాలు పేర్చినట్లు అక్షరాలు.

"మై డియర్ స్వీట్ మనూ!

ఈ రోజు సాయంత్రం నాలుగు గంటల ట్రైనుకి బయలుదేరి వస్తున్నాను. అక్కడికి వచ్చేసరికి రాత్రి రెండు గంటలు అవుతుంది. అంత అర్ధరాత్రి ఒంటరిగా నీ యింటికి రాలేను. కాబట్టి శ్రమ అనుకోక స్టేషన్‌కి వస్తావు కదూ? నీకు నా పై కోపం పోయిందనే అనుకుంటున్నాను. నువ్వు రాకపోతే (ఏ కారణంచేత అయినా గాని...) రాత్రంతా వెయిటింగ్ రూమ్‌లో గడిపి తెల్లారి నేనే నీ గదికి వస్తాను. నువ్వు కోరిన ప్రకారం మనం ఇద్దరం రిజిష్టర్ మ్యారేజి చేసుకుందాము. నాకేం అభ్యంతరం లేదు. నువ్వు నా వైపు నుంచి ఆలోచించకుండా అనవసరంగా నామీద అలిగావు. కాని... ఈ రోజా ఎప్పటికీ నీదే!

డియర్ మనూ! శ్రమఅనుకోక స్టేషన్‌కి తప్పక వస్తావు కదూ! నువ్వు అప్పట్లో ఒకసారి గది సౌకర్యంగా లేదని మార్చాలని అనుకుంటున్నట్లు వ్రాశావుకదూ? ఇంక ఆ నిర్ణయం మార్చుకుని ఏకంగా ఫ్యామిలీ పోర్షన్ చూడు. తొందరలోనే నాకు కూడా అక్కడికే ట్రాన్స్‌ఫర్ కాబోతోంది. అన్నీ సమక్షంలో...

నీ

రోజా

విత్ స్వీట్ కిసెస్...''

అంతే!

రమేష్ గుండె 'లయ' తప్పింది.

చప్పున ఉత్తరాన్ని మలిచాడు.

"లవ్ లెటర్ అంటే ఇదా? ఇలాగే వుంటుందా? విత్ స్వీట్ కిసెస్... అబ్బో?''

అతడి పెదవులమీద చిరునవ్వు విరిసింది.

"ఈ అమ్మాయి ఎవరోగాని గొప్ప గ్లామర్ గరల్! బహుశా మనోహర్ అంటే ఇంతకు ముందు ఈ గది ఖాళీచేసిన వ్యక్తి అయివుంటాడు. పాపం! అడ్రస్ మారిన విషయం ప్రియురాలికి వెంటనే తెలుపలేక పోయి వుంటాడు. ప్చ్! ఆ అమ్మాయి ఎంత ఆశతో వస్తోందో! రాత్రికి రిసీవ్ చేసుకుందుకుమనోహర్ రాకపోయే సరికితెల్లారి సరాసరి వచ్చి తన గది తలుపు కొడుతుంది. వాటె లక్కీ!...

... కాని పాపం పూర్ గరల్! ఈ రాత్రంతా ఒంటరిగా ఆ వెయిటింగ్ రూమ్‌లో గడపాలి కదా? ఆడపిల్ల! తన ఉత్తరం

ధర్మపథం

# పేర్ల ప్రత్యేకత

బులుసు వేంకటరమణయ్య

పేరులో విశిష్టత లేదు. "సంజ్ఞామాత్రే నామ కేవలం" అని అది సంజ్ఞకోసమే ఉపయోగపడుతుంది. ఇతర వ్యక్తుల నుండి ఒక వ్యక్తిని గుర్తించడమే పేరుకు ప్రయోజనం. రన్. రన్ దాసు మొదలైన పేర్లకు అర్థమే ఉండదు. పెంటన్న, పిచ్చయ్య, సన్నయ్య— మొదలైన పేర్లలో కొంత అర్థం కానవస్తున్నా— ఆ అర్థానికి, పేరుకూ ఏమీ సంబంధం ఉండదు పెంటన్నకూ— పెంటకూ సంబంధం లేదు పిచ్చికీ — పిచ్చయ్యకూ సంబంధంలేదు సన్నయ్య అనే పేరున్నవాడు లావుగానే ఉండవచ్చు.

కొందరి పేర్లు చక్కని, మేలైన అర్థాలు కలిగి ఉంటాయి. కాని, ఆ పేర్లకూ, ఆ పేరుగలవారికీ సంబంధమే ఉండదు నోరు విప్పితే అబద్ధాలు కుప్పలు కురిసే స్త్రీకి సత్యవతి అనే పేరు ఎంత ఉచితంగా ఉంటుందో ఆలోచించండి. సుందరం ఎంతో వికార రూపం కలిగి ఉంటాడు. ఈ విధంగా పేరకూ, పేర్లు పెట్టుకున్న వారికీ ఎట్టి సంబంధమూ లేక పోయినా, మంచి పేరు పెట్టాలనే సంకల్పంతో ఇలా నామకరణం జరిగిందని అనుకోవాలి సంజ్ఞకే ప్రాధాన్యం గాని, నామంలోని అర్థానికి ప్రాధాన్యం లేదని తెలుసుకోవాలి.

ఈ రీతిని నామంలో సంజ్ఞకే ప్రాధాన్యమున్నా ఒక ప్రత్యేకత కూడా కొన్నిచోట్ల గోచరిస్తుంది. మనలో కొందరికి దేవతల పేర్లు ఉంటాయి వారి తలిదండ్రులు తమ సంతానానికి తమ యిష్టదేవతల పేరు పెట్టుకుంటారు పురుష సంతానానికి త్రిమూర్తుల పేర్లూ, స్త్రీ సంతానానికి వారి భార్యల పేర్లూ, ఇతర దేవతల పేరూ ఉంటాయి ఉదాహరణగా బ్రహ్మాజీరావు, మహేశ్వర్ మాధవవర్మ, లక్ష్మి, పార్వతి, సరస్వతి మొదలైన వాటిని తీసుకోవచ్చును దేవతల పేరు పెట్టుకోడంలో ఒక ప్రత్యేకత ఉన్నది. మనలో దైవభక్తులు చాలామంది ఉన్నారు. అయినా దైవాన్ని ధ్యానించడానికీ, నామాలను ఉచ్చరించడానికీ అవకాశం తక్కువ. నామాన్ని స్మరించాలని తోచడం కూడా ఒకప్పుడు తోచదు. అట్టి సందర్భాల్లో ఆయా వ్యక్తులను ఆయా పేర్లతో పిలిచినట్లయితే భగవన్నామాన్ని ఉచ్చరించినట్లవుతుంది భగవంతుణ్ణి ద్వేషించేవారయినా, దైవ నామంతో తమ సంతానాన్ని పిలిచినట్లయితే నామోచ్చారణ ఫలం లభించి, వారు పాప విముక్తులయినారని మన పురాణాలను బట్టి తెలుస్తున్నది. అందువల్ల అర్థంలేని పేర్లకన్న దేవుళ్ళ పేరులు పెట్టుకుంటే— అవకాశమున్నా లేకున్నా, ఇష్టమున్నా లేకున్నా ఆ పేరును ఏ విధంగా ఉచ్చరించినా నామోచ్చారణ ఫలం లభిస్తుంది ఇలా పేర్లు పెట్టడంలో ఇదే ప్రయోజనమని పెద్దల అభిప్రాయం

---

ప్రియుడికి అందలేదని తెలియక ఏం అశాంతి పడుతుందో!"

ఆలోచించిన కొద్దీ రమేష్ మనసంతా ఆ అమ్మాయే నిండిపోయింది! హడావుడిలో పొరపాటు పడి ఉత్తరం తనదనుకుని చదివానని ఎలాగో కన్విన్స్ చెయ్యాలి. రాత్రికి మనోహర్‌కి బదులు తనే వెళ్ళి రిసీవ్ చేసుకుని గదికి తీసుకురావాలి. తెల్లవారేదాకా తామిద్దరే ... ఈ గదిలో ఏకాంతంగా ... ఎంత థ్రిల్ ? రేపు ఉదయం అతని ఆఫీసు టైమ్‌కి రోజా వెళ్ళిపోతుంది. రాత్రికి తను వెళ్ళకపోతే ఈపాటి అదృష్టం కూడా దక్కదు అనిపించింది రమేష్‌కి

ఆ ఆలోచన రావటంతోనే ఆఫీసులో పడిన అలసటంతా ఎగిరిపోయింది హుషారుగా లేచి స్నానం చేసి మళ్ళి రూమ్‌కి తాళం పెట్టి బయటికి వెళ్ళాడు.

హోటల్ భోజనం పూర్తిచేసి కాసిన్ని పళ్ళు, బ్రెడ్ తెచ్చి టేబిల్‌మీద పెట్టాడు.

అతిథి అర్ధరాత్రి 'ఆకలంటే" ఆమెకి ఇవ్వాలని అతని ఆలోచన! టేప్ రికార్డర్ ఆన్‌చేసి "హమ్ తుమ్ ఏక్ కమరే మె బంద్‌హో !" "బాబీ"లో పాట పెటి మంచం

## ప్రేమ లేఖ

మీద వాలాడు!

రోజూ తొమ్మిదయ్యేసరికి నిద ముంచుకుని వచ్చేది. కాని ఈ రోజు పదకొండు గంటలవుతున్నా కన్ను మూత పడటం లేదు. రమేష్‌కి కళ్ళముందు "రోజా' రూపమే మెదలసాగింది !

నెమ్మదిగా పన్నెండు దాటుతుంటే ముస్తాబయి ఆటోలో స్టేషన్‌కి బయలు దేరాడు !

అర్ధరాత్రి కావటంచేత ప్లాట్ ఫాం సందడిగా లేదు జనం పల్చగా వున్నారు. రెండు గంటలకి పది నిమిషాల ముందే రైలు ప్లాట్‌ఫాం మీదికి వచ్చింది.

ధన్‌ధన్ మంటూ వచ్చిన రైలు శబ్దంతో రమేష్ గుండె వేగం హెచ్చింది.

ఒళ్ళంతా కళ్ళు చేసుకుని పెట్టెలన్నీ కలయ వెదికాడు. ఒంటరిగా దిగిన అందమయిన అమ్మాయి కోసం అతని మనసు ఎదురు చూసింది. అట్లా కలయ వెదుకుతున్న రమేష్ కళ్ళలో మెరుపు మెరిసింది! అతని కోరిక ఫలించి పాతికేళ్ళ వయసు లోపులో వున్న నాజూకైన యువతి సెకండ్ క్లాస్ లేడీస్ కంపార్టు మెంటులోనుంచి దిగింది !

పల్చటి అమెరికన్ జార్జెట్ చీర...అద్దాలు కుట్టిన చోళీ...లూజుగా అల్లిన పెద్దజడ! బుజాన పెద్ద హ్యాండుబ్యాగు, వేరొకచేత చిన్న సూట్‌కేస్‌తో క్రిందికి దిగి ఒక్కసారి స్టేషన్ చుట్టూ కలయచూసింది.

రమేష్ గుండె ఒక్కక్షణం ఆగి తిరిగి కొట్టుకోనటం మొదలుపెట్టింది

"అవును ... ఆమే ... రోజానే అయి వుంటుంది..." అనుకుంటూ వడివడిగా ఆమె వైపు అడుగు వెయ్యబోయి హఠాత్తుగా ఆగిపొయ్యాడు.

అప్పటికే వెయిటింగ్ రూమ్‌లోంచి నిద్ర కళ్ళతో పరిగెత్తుకొచ్చిన హీరోలాంటి యువకుడు ఆమెకి బాగా దగ్గరగా వచ్చి చప్పున ఆమె చేతిలోంచి సూట్‌కేస్ అందుకొని, ఆప్యాయంగా భుజంమీద చెయ్యివేసి దగ్గరికి తీసుకొన్నాడు.

రమేష్‌కి గుండె ఆగినంత పనిఅయింది.

"అరె ! ఇదెలా సంభవం ? ఆమె రోజా అయితే అతను మనోహర్ అయి వుండాలి.



# వంటలు

## పాల పూరీలు

మైదాపిండి - రెండు కప్పులు, గోధుమ పిండి - రెండు కప్పులు, పంచదార - ఒకటిన్నర కప్పులు, పాలు - రెండు కప్పులు, ఏలకులు - ఆరు, నూనె - తగినంత.

ముందుగా గోధుమపిండి, మైదాపిండిని శుభ్రంగా జల్లించి, ఒక పాత్రలో పోయాలి. కొద్ది కొద్దిగా నీరు చల్లి, పిండిని కాస్త గట్టిగా, ముద్దగా కలుపుకోవాలి. తరువాత పిండిని చిన్న చిన్న వుండలుగా చేసుకుని, పూరీలవలె వత్తి వుంచుకోవాలి.

పాలను ఒక గిన్నెలో పోసి, స్టౌ మీద పెట్టి వేడి చేయాలి. పాలు పొంగుతున్నప్పుడు పంచదార వేయాలి. పంచదార కరిగిన తర్వాత క్రిందికి దించి, ఏలకులపొడి వేయాలి.

స్టౌ మీద బాణలి వుంచి నూనె పోయాలి. నూనె కాగిన తర్వాత వత్తివుంచిన పూరీలను ఒక్కొక్కటిగా వేసి ఎర్రగా వేయించాలి. తర్వాత పూరీలను పాలగిన్నెలోవేసి ముంచాలి. సుమారు 10 నిమిషాలపాటు ఉంచి, తీసి వెడల్పాటి పాత్రలో వరసగా పేర్చాలి.

— కె. జి. హేమలత

## బంగాళదుంప వడ

కావలసినవి :— బంగాళదుంపలు - పావు కేజి, సగ్గుబియ్యం - 100 గ్రా., ఇంగువ - ½ స్పూను, జీలకర్ర - 1 స్పూను, ఉప్పు, కారం, పచ్చిమిర్చి, అల్లం - తగినంత, నూనె - ½ కేజి.

విధానం :— బంగాళదుంపలు శుభ్రంగా కడిగి, ఉడకబెట్టి, పైపొర తీసి వుంచుకోవాలి. సగ్గుబియ్యం కొంతసేపు నీళ్ళలో నానవిచ్చి, నీళ్లు ఓడబెట్టి, పిమ్మట బంగాళదుంపలతో పాటు రుబ్బుకోవాలి. పైన చెప్పిన మసాలా ఈ ముద్దలో కలపాలి. కళాయిలో నూనె కాగిన తర్వాత, ఈముద్దను చిన్న చిన్న వడలుగా చేసి వేయించుకోవాలి.

- ప్రభా మల్లిబాబు

## అరటిపళ్ళ వడలు

మినపప్పు 1 పావు, అరటిపళ్లు పెద్దవి 4 లేక చిన్నవి 6, పంచదార అర్ధ పావు, యాలకులు 6, డాల్డా అరకిలో, జీడిపప్పులు.

ఎప్పుడూ ఒకేరకం వంటలు కాకుండా ఈ రకం తీపి వంట కూడా చేసుకుంటే రుచిలో మార్పు, తేలికగానుకూడా ఉంటుంది. యిది బెంగాలీ వాళ పిండివంట.

మొదట మినప్పప్పు నానబెట్టి, బాగా కడిగి, మెత్తగా గారెలపిండిలా రుబ్బుకోవాలి. తరువాత - ఉన్నవాళ్ళు గ్రైండర్‌లోను లేనివాళ్లు రుబ్బురోట్లోను అరటిపళ్ళను ముద్దగా మెత్తగా చేసుకోవాలి. చేసుకున్నాక మినప్పిండిలో అరటిపళ్ళ గుజ్జునూ, యాలకు పొడినీ, జీడిపప్పు పలుకులను, పంచదార వేసి బాగా కలపాలి. కరకర లాడేట్టు రావాలంటే యిష్టమున్నవాళ్లు కొద్దిగా బియ్యప్పిండిని కూడా అందులో కలుపుకోవచ్చు. తరువాత డాల్డా బాగా మరిగించి అందులో ఈ పిండిని పల్చగా వడలులా వత్తుకుని ఎర్రగా కాల్చుకోవాలి.

— జి. రామలక్ష్మి

---

కాని ఉత్తరం అతనికి అందలేదు కదా? వేరే ఆఫీసు ద్వారా ఇన్‌ఫర్‌మేషన్ తెల్సిందా? లేక ఆమె రోజా కాదా? ఏ కారణాల చేత అయినా ప్రయాణం విరమించుకుందా?''

ఒక్కుమ్మడిగా ఆలోచనలు రమేష్‌మనసు పైన దాడిచేశాయి. పరిపరివిధాల పోతున్న ఆలోచనతో అశాంతిగా ప్లాట్‌ఫాం అంతా కలియ తిరిగాడు. వెయిటింగ్ రూమ్స్‌లో ఒంటరిగా వున్న అమ్మాయి కోసం చూశాడు. ఫలితం లేకపోయ్యేసరికి అర్ధగంట తరువాత అన్యమనస్కంగా, ఆటో మాట్లాడుకుని ఇంటిముఖం పట్టాడు. ''అతడు'' ఆ అమ్మాయి భుజం చుట్టి దగ్గరకు తీసుకున్న దృశ్యమే కళ్ళ ముందు మెదులుతోంది.

''బంగారం లాంటి నిద్ర + రాను పోను ఆటో చార్జీలు దండుగ'' అని విసుక్కున్నాడు ఇంటి ముందు ఆటో దిగుతూ.

జేబులోంచి ''కీ'' చెయిన్ తీసిన రమేష్ షాక్ కొట్టినట్లు ఆగిపొయ్యాడు.

## ప్రేమ లేఖ

తలుపుకి వేసిన తాళం లేదు. పూరికే గొళ్ళెం పెట్టివుంది!

''అరే! ఇదేమిటి? తాళం వెయ్యటం మర్చిపోయ్యానా?'' విస్తుబోతూ బోల్టు తీసి తలుపు నెట్టాడు. చెయ్యి తడిమి లైట్ వేశాడు.

అంతే! అతని గుండె ఆగినంత పని అయ్యింది!

నిరాడంబర సుందరిలా గదంతా ఖాళీగా వుంది. అల్మారాలోని టేబిల్ వాచ్, ట్రాన్సిస్టర్, టేపు రికార్డర్, స్టాండ్‌మీద ఖరీదయిన బట్టలు ... టేబిల్ కింద పెద్ద సూట్‌కేస్, దాని ప్రక్కనే పెట్టిన స్టీల్ క్యారేజి ... ఏమి లేవు!

నోట మాట రాక దిగ్భ్రాంతిగా నిలబడి పోయిన రమేష్ కాళ్ళదగ్గర మళ్ళా ఏదో ఉత్తరం తగిలినట్లు గమనించి చప్పున ఒంగి చేతిలోకి తీసుకున్నాడు!

''మై డియర్ బ్రదర్!

డోంట్ వర్రీ! అర్ధరాత్రి ఆడపిల్ల అంత తేరగా వస్తుందనుకుంటే ... ఇదిగో ఇలాగే ప్రమాదంలో పడతావు. పోయిన సామాను గురించి అంతగా దిగులు పడి మనసు పాడుచేసుకోకు. పోయింది పొల్లు నాది కాదు అనుకో! నువ్వు ఉద్యోగస్తుడివి. మళ్ళీ సమకూర్చుకోగల స్తోమత్తు వున్న వాడివి. కాని ... మేం నిరుద్యోగులం బ్రదర్! ప్రస్తుతం మా సంపాదన ఇదే! నీ తోటి గ్రాడ్యుయేట్ తమ్ముళ్ళకి కాస్త సహాయం చేశాననుకో! మరలోమాట ... ఇక్కడంతా రాజాలే గాని రోజా లెవరూ లేరు! సహృదయంతో అర్ధం చేసుకో బ్రదర్.

గుడ్ బై ...''

జరిగిన మోసాన్ని గ్రహించిన రమేష్ స్థాణువులా నిల్చుండిపోయాడు.

అతనికి కాళ్ళకింద భూమి కదులుతున్నట్లు అనిపించింది! ★